# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 22 జులై, 2025 | పేజీలు :08


## ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు కీలకం



4లో



## తహసీల్ భవన నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ముస్తాబాద్ మండలకేంద్రంలో తహసిల్దార్ కార్యాలయ భవనం పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు. ముస్తాబాద్ మండలకేంద్రంలో కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాల యభవనం పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

**కుట్టు మిషన్ల పంపిణీ..**

ముస్తాబాద్ మండలకేంద్రంలో కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా పలువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆద్వర్యంలో ముస్తాబాద్ లోని రైతు వేదికలో దాదాపు 28 కుట్టు మిషన్లు మహిళలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు మహిళలకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళలు కుట్టు మిషన్లు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ తలారి రాణి, తహసిల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం రైతన్న ఎదురుచూపు




2



## అస్తవ్యస్తం.. అధ్వానం..!

### చిరుజల్లులకే రోడ్లు బురదమయం

### ఇబ్బంది పడుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/ముత్తారం :** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని రోడ్లు బురద మయంగా మారడంతో గ్రామస్తులు ఆ రోడ్లకుండా నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బురదమయం. అయినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని అధికారుల తీరుపై గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్లు అయినప్పటికీ సీసీ రోడ్ల పైన ఉన్న బురదను తొలగించాలని గ్రామస్తులు పరుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ పాత గ్రామపంచాయతీ నుండి వకిలిపల్లికి వెళ్లే రోడ్డు పరిస్థితి అధ్వానంగా

తరువాయి 2లో

# అస్తవ్యస్తంగా విద్యుత్ స్తంభాలు

### అస్తవ్యస్తంగా విద్యుత్ స్తంభాలు..

### ప్రాణాలెప్పుడూ గాలిలో..!

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** దిలావర్‌పూర్ మండలంలో రైతులు నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి పొలం పనులు చేసుకోవాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. పాతబడి,అస్తవ్యస్తంగా పడిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు,వేలాడుతున్న తీగలు అన్నదాతల పాలిట మృత్యుపాశాలుగా మారాయి. తమ గోడును ఎంత మొరపెట్టుకున్నా విద్యుత్ అధికారులు స్పందించకపోవడం రైతుల ఆగ్రహానికి,ఆవేదనకు కారణమవుతోంది.''ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా..? అని వారు నిలదీస్తున్నారు.దిలావర్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.అనేక చోట్ల పాత సిమెంట్ స్తంభాలు బీటలు పారి,ఏ క్షణమైనా కూలిపోయేలా ఉన్నాయి.వేలాడుతున్న తీగలు,నిత్యం పొంచివున్న ప్రమాదం అస్తవ్యస్తంగా ఉన్న స్తంభాలకు తోడు,విద్యుత్ తీగలు చాలాచోట్ల వేలాడుతూ ఉన్నాయి. పొలాలకు వెళ్లే దారుల్లో, పొలం గట్లపై నుంచి ఈ తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు నిత్యం ప్రమాదపు అంచున నివసిస్తున్నారు.ముఖ్యంగా ట్రాక్టర్లు,ఇతర వ్యవసాయ పనిముట్లత పొలాల్లోకి వెళ్లేటప్పుడు విద్యుదాఘాతం బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంది.

**అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం:** సమస్యపై దిలావర్‌పూర్ రైతులు పలుమార్లు విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా కూడా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు.కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని రైతులు వాపోతున్నారు.ఫిర్యాదు చేసినా,కార్యాలయాలకు వెళ్లినా అధికారులు కేవలం హామీలు ఇస్తున్నారే తప్ప,ఆచరణలో ఎలాంటి మార్పులేదని వారు ఆరోపిస్తున్నారు.''మా ప్రాణాలకు రక్షణ లేదా?ఒక వేళ ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.?అని దిలావర్‌పూర్ విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోతేనే అధికారులు కళ్లు తెరుస్తారా..?అని వారు తీవ్ర పొలాల్లో పని చేసుకోవాలంటేనే భయమేస్తుందని,ఎప్పుడు ఏ వైర్ తెగిపడి ప్రాణాలు పోతాయో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించాలి దిలావర్‌పూర్ లో నెలకొన్న ఈ దయనీయ పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి. పాతబడిపోయిన విద్యుత్ స్తంభాలను మార్చి,వేలాడుతున్న తీగలను సరిచేయడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. రైతుల ప్రాణాలను గాలిలో దీపంగా ఉంచకుండా, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది లేదంటే,జరగరానిది జరిగితే అందుకు పూర్తి బాధ్యత అధికారులదే అవుతుందని రైతులు హెచ్చరిస్తున్నారు.



# మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు

## కరీంనగర్ సిపి గౌష్ ఆలం హెచ్చరిక

**ప్రజాపక్షం/కరీంనగర్:**నిషేధిత మత్తు పధార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం 'లియో' జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి జమ్మికుంట పట్టణ ఠాణా పోలీసులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ



ఆద్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు వంటి ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ.శంకర్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవహరించి ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి, ఇతర మత్తు పధార్థాలు ఉన్నా వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు చేయాలని, లేని పక్షంలో స్థానిక పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## శ్రీకృష్ణయాదవ సంఘం అధ్యక్షుడిగా దేవయ్య



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**గొల్లకుర్మల శ్రేయస్సు కోసం పని చేస్తానని మండలంలోని గొల్లపల్లి గ్రామ శ్రీకృష్ణయాదవ సంఘం కార్యవర్గం ఏకగ్రీవం చేశారు.అదే గ్రామానికి చెందిన కమిటి మెంబర్గా పని చేస్తున్న పెంజర్ల దేవయ్యను అద్యక్షునిగా చేశారు. అందుకు గాని అతని సన్నిహితులు మద్దివేణి శ్రీధర్, పాటిదేవయ్య ఎన్నికైనందుకు ఆయనను గ్రామ ప్రజలు అభినందించారు.ఉమ్మడి మండలాల గొల్లకురుమ సంఘ అభ్యున్నతికి పాటు పడతానని అన్నారు.తనను ఎన్నుకున్న కులభాందవులకుపెంజర్లదేవయ్యప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/మల్యాల :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుక బడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ పెంపును స్వాగతిస్తూ మల్యాల మండల కేంద్రం అంగడి బజార్లో సీఎం ,మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే మేడి పెల్లి సత్యం చిత్ర పటాలకు మండల కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మ ల్లికార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఏఎంసి ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మి రెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాం గ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,మ్యాక లక్ష్మ ణ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్,బండి రవి ,బాలే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బెదిరించిన వ్యక్తిపై కేసు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలోని అక్కపల్లి గ్రామానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్ను బెదిరించిన సంఘటనలో అదే గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు అయిందని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్రెడ్డి మీడియాతో తెలిపారు.వివరాలల్లోకి వెళితే ప్రదీప్రెడ్డి తన అవసరానికి వ్యవసాయ పొలం వద్ద బోర్ వేసుకుంటానని చెప్పి డెబ్బదివేల రూపాయలు అవసరానికి ఇచ్చానని భాధితుడు పిర్యాదులో పేర్కొన్నాడు.కొన్ని రోజులకు అట్టి డబ్బులు ఇవ్వమని ఎన్నిసార్లు అడిగినా ఇవ్వలేదన్నారు. ఆదివారం తనను ప్రదీప్రెడ్డి ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టడమే కాకుండా కాలుతో తన్ని చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడని శ్రీనివాస్ రెడ్డి ఠాణాలో పిర్యాదుకాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా ఎస్సై రాహుల్రెడ్డి తెలిపారు.

## బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామంలో మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల జలంధర్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించినార్రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ క్యాడర్ అందరూ కలిసి పని చేసి బి ఆర్ ఎస్ జెండా ఎగురవేయ్యాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కి ఇప్పుడు మోసం చేస్తుందన్నారు. బీఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు అందరూ కాం గ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అలాగే గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్ళాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసి ఎస్ చైర్మన్ గందే మాధవరావు,మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య,సర్పంచ్ ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గంగారెడ్డి,మాజీ అధ్యక్షుడు బొల్లం రమేష్,మాజీ ఏఎంసి చైర్మన్ కంపెల్లి హన్మాండ్లు,రైతు బంధు సమితి జిల్లా సభ్యులు ఓరుగంటి అశోక్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలబక్తుల కిషన్,ఏఎంసీ



మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అవారి చందు,మాజీ సర్పంచ్ లు అలిశెట్టి రవి,గోలి గంగారెడ్డి, పెంచాల తిరుపతి, బలభక్తుల అనిత,మాజీ ఉపసర్పంచ్ ఎడమల మల్లారెడ్డి,వనపర్తి తిరుపతి ఏడెల్లి రాజన్న, రంగు లచ్చన్న ,గుర్రం లచ్చన్న, మాజీ ఎంపీటీసీ లు భీమా సత్యం,గోస్కుల రాజన్న,బొయపోతు వనిత, నాయకులు కూన రాజేందర్,బుర్ర తిరుపతి,బండి విజయ్,కడమండ వెంకటి, మాటేటి తిరుపతి,బోల్లం గంగరాజం,కడమండ సుధాకర్,గట్ల సత్తన్న,మామిడిపెల్లి పోచమల్లు, గోపాల్ రావు,సత్తన్న గౌడ్,మంత్రి లచ్చయ్య, కొండోజీ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటు అందించుటకై మండల కేంద్రంలోని జీవన జ్యోతి మహిళా సంఘ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి కెటాయించిన ఐదు లక్షల ప్రోసిడింగ్ కాపీని సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం కోసం స్థలం ఉన్నప్పటికి నిర్మాణం కోసం ఏ రాజకీయ నాయకులు ముందుకు రాలేదని, ఇట్టి విషయాన్ని ఎంపీ బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళా సంఘాల అభివృద్ధికై ఎటువంటి సహాయ సహకారాలైన అందించేందుకు భార



తీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథాకాలు అమలు అవుతున్నాయని ఈ సందర్భరంగా వారు గుర్తుచేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లక్పతి నాయక్, మండల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## హరితహారంపై అవగాహన ర్యాలీ




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఒక చిన్నారిఒక చెట్టు అనే నినాదంతోజమాత్ఎఇస్లామీ హింద్ వారి చిన్న పిల్లల విభాగం (CIO) ఆధ్వర్యంలో 'మట్టి లో చేయి, హృదయంలో భారతం' ఉద్యమం లో భాగంగా, పెదపల్లి పట్టణంలో భారీ పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఫారాన్ పాఠశాల నుండి ప్రారంభమై మస్జిద్ చౌరస్తా మీదుగా జెండా చౌరస్తా వరకు కొనసాగింది. 6 నుండి 13 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పిల్లలు బ్యానర్లు పట్టుకుని, నినాదాలు చేస్తూ, చెట్లు నాటే అవసరం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్తు తరాల కోసం పచ్చదనం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, పట్టణ అధ్యక్షులు ఎంఏ మోహిద్ మాట్లాడుతూ చిన్నపిల్లలలో చిన్నతనం నుండే చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని,తద్వారా చిన్నపిల్లలలో అవగాహన పెరిగి చెట్లు నాటే కార్యక్రమం విజయవంతం అవుతుందని, వారికి చిన్నతనం నుండే చెట్ల ఆవశ్యకతను వివరించి చెట్లు నాటే విధంగా ప్రోత్సహించాలని, ఒక చెట్టును నాటి రేపటి జీవనాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లాం నాయకులు ఆరిఫ్ ఉద్దీన్, వసీయుద్దీన్, ఫారెన్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మలీహా ఇరాం, మహ్మూదా బేగం,నాజియ ఇఫ్రాసన, మరియు ఫాతిమా, హలీమా సాదియా, సాజిదా బేగం,సానియా,పిల్లలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షం కోసం రైతన్న ఎదురుచూపు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నైరుతి రుతుపవనాలు ప్రారంభమై నెలన్నర దాటిన దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. దీంతో చెరువులు, కుంటలు బీటలు వారి చుక్క నీరు లేకుండా వెలవెలబోతున్నాయి. ఇది రైతన్నలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

**వరినాట్లు వేసినా.. వరుణుడి కరుణ కరువు**

ఈ ఏడాది రైతులు తొలకరి వర్షాల ఆశతో లక్షల రూపాయలు వెచ్చించి వరినాట్లు వేశారు. ఎకరాకు ర ఊ. 25వేలు కౌలుతో పాటు,దుక్కి దున్నడం, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు అన్నీ కలిపి భారీగా పెట్టుబడులు పెట్టారు. కొన్నిచోట్ల వరినాట్లు వేసే సమయానికి వర్షాలు కొంత అనుకూలించినా, మరికొన్ని చోట్ల బోరు బావుల ద్వారా పంటలు వేసినా, ఇప్పుడిప్పుడే వరినాట్లు వేసినా, ఇప్పుడు పంటలు నాటుకొని ఎదిగే దశలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర నష్టాల బారిన పడే ప్రమాదం ఉంది. పొలాలు బీటలు వారడంతో మొలకెత్తిన పంటలు ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయి.

**పశువులకు తాగునీటి కష్టాలు..**

వర్షాభావ పరిస్థితుల కారణంగా కేవలం పంటలే కాకుండా, పశువులకు తాగునీరు కూడా కరువైంది. కొన్నిచోట్ల చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పశువులు దాహంతో అలమట్టించే పరిస్థితి నెలకొననుంది. రైతులు తమ పశువుల కోసం దూరం నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొననుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చూస్తుంటే భారీ వర్షాలు కురిస్తే తప్ప చెరువుల్లోకి నీరు చేరే అవకాశం కనిపించడం లేదు.

**గ్రామ దేవతకు మొక్కులు..**

ఈ క్లిష్ట పరిస్థితుల్లో రైతులు ఆశకరి ఆశగా వరుణ దేవుడి కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. తమ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తూ, వర్షాలు కురిపించి పంటలను, పశువులను కాపాడాలని వేడుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామ దేవతలకు గంగా గోదావరి నీళ్లతో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఎడపల్లి మండలంలోని డి46 కెనాల్ ఆయకట్టు రైతులు తమ పంట పొలాలు వర్షాలు లేక సాగునీరు కొరతతో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం కూడా వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నయాల ద్వారా రైతన్నలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అస్తవ్యస్తం.. అధ్వానం..!

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. రోడ్డు సైడు కాల్వలు లేక మురుగునీరంతా రోడ్డుపైనే నిల్వ ఉంటోంది. విద్యార్థులు చదువుకోసం హైస్కూల్కు వెళ్లే రోడ్డులో వారు నడిచే పరిస్థితి లేదు. స్థానిక నాయకులు ఆ మార్గాల గుండా రోజూ వెళుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.అంతేకాకుండా పలు వీధుల్లోని రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారి ఆ రోడ్లపై నడిచేందుకు వీలులేకుండా పోతుంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఇరుక్కుని పోయి నెట్టుకెళ్లాల్సిన పరిస్థితి ఉంది. బైక్లపై నుంచి కింద పడి గాయాలవుతున్నాయి. దీంతో ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. అసలే వర్షాకాలం సీజన్లు వ్యాధులు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు స్పందించి ప్రధాన రోడ్లపై బురద గుంటలు లేకుండా చూసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎఐబిఎస్ఎస్ ఇబ్రహీంపట్నం కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా మాలోతు రమేష్ నాయక్

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్(ఏఐబిఎస్ఎస్) జిల్లా భూక్య గోవింద్ నాయక్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మండలంలో శ్రీ ధర్మారం వెంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాల్లో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బంజారాలను పదిశాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డారని వారిని చైతన్యం చేయాలని కోరారు. నూతన ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా మాలోతు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య నాందేవ్ నాయక్లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ విజయ్ నాయక్, జిల్లా నాయకులు బానోత్ రవి నాయక్, మాలోతు ప్ర శాంత్ నాయక్, భూక్య సురేష్ నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు



### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/చొప్పదండి:** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పల్లెపల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని సాంబయ్యపల్లె, గుమ్లాపూర్ గ్రామాల్లో గ్రామ ఇంచార్జులు కడారి శంకర్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు పెరుక శ్రీనివాస్ ఆద్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ ఒక్క పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో రూ.240 కోట్ల రూపాయల నిధులతో మండలంలోని గుమ్లాపూర్, సాంబయ్యపల్లె, కాట్నపల్లి గ్రామాల చెరువులను నింపడంతో పాటు 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించామన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్లు కొత్తపల్లి నవీన్, చుప్ప శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి దుంపల మోహన్, మాజీ ఎంపిటిసిలు కట్టెకోల లక్ష్మణ్, గాజంగి రాములు, బీసవేని ఓదెలు, మాజీ సర్పంచ్ మండల లచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ అనిల్, కోలపురి శ్రీకాంత్, కొత్తపల్లి కరుణాకర్, లింగంపల్లి మల్లయ్య, ఆవుల ఐలయ్య, ఉదారం వేణు, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసారి రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కాసు వేణుగోపాల్ రాజు, జాడి రాజు, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, పెరుమాండ్ల రవి, ఈర్ల స్వామి, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, గొల్లె సంపత్, కొట్టె చందు, కళ్యాణపు శ్రీనివాస్, బండారి రాజేష్, కూకట్ల రాజేష్, సముద్రాల మల్లేశం తదితరులున్నారు.

## శంకరపట్నం తహసీల్దార్ సురేఖ చర్యలపై గ్రామస్తుల హర్షం



**ప్రజాపక్షం/శంకరపట్నం:**వర్షాన్ని సైతం లెక్కచేయడకుండా గ్రామంలో ఆక్రమిత ప్రభుత్వ భూమిలో ఉన్న షెడ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకున్న శంకరపట్నం తహసీల్దార్ సురేఖపై గ్రామస్తులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు, వివిధ సంఘ నాయకుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ కర్తవ్య విధి నిర్వహణలో భాగంగా సోమవారం శంకరపట్నం మొలంగూర్ గ్రామాన్ని తహసీల్దార్ సురేఖ సందర్శించారు. గ్రామ శివారులో రెవెన్యూ,గ్రామ పంచాయతీ సిబ్బందిని వెంటేసుకుని ఓ వైపు వర్షం పడుతున్నా కాలినడకన నడుచుకుంటూ సర్వే నెంబర్ 703లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. 16 ఎకరాల 32 గుంటలను ఆక్రమించుకుని అక్రమంగా రేకుల షెడ్లను, కొట్టములను నిర్మించగా వాటిని తొలగించాల్సిందిగా తహసీల్దార్ ఆదేశించారు. ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీలకు సంబంధించిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టడం పట్ల తహసీల్దార్ సురేఖకు గ్రామ ప్రజలు సెల్యూట్ చేశారు. టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు మోరె గణేష్ మాట్లాడుతూ గూడు లేని నిరుపేద ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీలకు సంబంధించిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద ఇంటిస్థలాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి కృషి చేస్తామని తహసీల్దార్ చెప్పడం గొప్ప మనసుకు నిదర్శనమన్నారు. ఈ రోజుల్లో ఇలాంటి నిజాయితీ నిబద్ధతతో పనిచేసే అధికారులు మండలానికి రావడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు.

## కార్మికులకు ఉచిత వైద్యపరీక్షలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని లేబర్ కార్డు కలిగిన కార్మికులకు సోమవారం ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నిర్మాణ రంగ కార్మిక సంక్షేమబోర్డు ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్యం అందించేందుకు కార్మికశాఖ ద్వారా లేబర్ గుర్తింపుకార్డు పొందిన కార్మికులకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్య స్థితిగతులు గుర్తించడానికి 50 రకాల పరీక్షలు నిర్వహిస్తోందని అన్నారు. ఈ వైద్యపరీక్షలు చేయించుకున్న కార్మికులకు రిపోర్టుల ఆధారంగా ఏదైన వ్యాధి లేదా దీర్ఘకాలిక వ్యాధులున్నట్లు నిర్ధారణ జరిగితే వారికి స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని, లేబర్ కార్డు కలిగిన ప్రతీ కార్మికుడు సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

## ఎసిపి మాధవి కుటుంబ సభ్యకులకు టిఎన్‌జిఒల పరామర్శ



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగరంలోని ఎసిపి మాదవి కుటుంబ సభ్యులను వారి నివాసంలో టిఎన్‌జివో రాష్ట్ర, జిల్లా నేతలు కలిసి పరామర్శించారు. ఇటీవల ఏసిపి భర్త కరీంనగర్ పిటిసి ప్రిన్సిపల్ డిఎస్పీ మహేష్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. డిఎస్పీ మహేష్ చిత్రపటానికి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి మరణాన్ని తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని వేడుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని టిఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, కరీంనగర్ టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. పరామర్శించిన వారిలో కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టిఎన్జీవో నాయకులు ఒంటెల రవీందర్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్‌సింగ్, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, గంగారపు రమేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ రాజమల్లయ్య, వెంకట్ రెడ్డి, కోటేష్ తదితర నాయకులున్నారు.

## ముకాస పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌కు సన్మానం



**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన ఏబూసి శ్రీనివాస్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన సంధర్బంగా సోమవారం మండల కేంద్రంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపుల ఐక్యతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఊడుగుల మహేందర్, గాండ్ల సంపత్, బుక్క రవి, ఏబూసి ఓదెలు, సూర రమేష్, సంద మహేందర్, పొనగంటి రాజు, కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, ఊడుగుల వేణు, నీరటి సతీష్, ఏబూషి వినయ్ కుమార్, ఆకుల ప్రభాకర్ తదితరులున్నారు.

## ఇసుక లారీల కింద పడి ప్రాణాలు పోతున్నా మంత్రి పట్టించుకోరా?

### ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని నియోజక వర్గ ప్రాంత ప్రజల ప్రాణాలు ఇసుక లారీల కింద పడి పోతుంటే పట్టించుకోని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి మండిపడ్డారు.సోమవారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రిదుదిల్ల శ్రీధర్ బాబు ఎలక్షన్ ముందు వచ్చి మా ప్రభుత్వము ఏర్పడితే ఇసుక లారీలు రెండు రోజులలో బందు చేస్తానని చెప్పిన ఐటీ మంత్రి మీ ప్రభుత్వం ఏర్పడి రెండు రోజులు కావడం లేదా ప్రజల ప్రాణాలు నీకు పట్టింపు లేదా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.శ్రీపద రావు అలాగే శ్రీధర్ బాబు 40 సంవత్సరాలు మంథని నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ క్రిస్టియన్ బడుగు బలహీనమైన సబండల జాతుల ఓట్లతో గెలిచి ఎన్నో గొప్ప గొప్ప మంత్రి పదవులు పొంది ఉన్నారు. కానీ ఆవగింజంత అభివృద్ధి మంథ ని నియోజకవర్గానికి చే య లేదని అలాగే మంథని నియోజక వర్గం వెనకబడిన ప్రాంతమని ముద్ర వేయించినారన్నారు. కానీ ముమ్మాటికి మంథని నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతం కాదు వెనక పడేసిన ప్రాంతం ఎందుకంటే మంథని నియోజకవర్గంలో భూమి ఉన్నది నీరు ఉన్నది అలాగే నిధులు ఉన్నాయి. ఇన్ని ఉన్న ప్రాంతాన్ని వెనకబడిన ప్రాంతముగా ముద్ర వేసి అమాయకమైన ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం ఎక్కి ఇలా ప్రజల ప్రాణాలు పోతున్న గాని పట్టించుకోకుండా ఉంటున్న మంత్రి శ్రీధర్ బాబు అని అలాగే మ్యాన్ఫస్ట్ కమిటీకి చైర్మన్గా ఉన్న ఐటీ శాఖ మంత్రి చెప్పిన ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇందులో ఏ ఒక్కటి కూడా నెరవేర్చని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంనీకి స్థానిక ఎలక్షన్లలో తాగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కిషన్ రెడ్డి అన్నారు.

## ఉపాధి కరువై యువకుడు బలవన్మరణం

**ప్రజా పక్షం/మల్యాల :** జీవనోపాధి కరువై,తల్లి దండ్రులకు బారంగా ఉండలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. జగిత్యాల జిల్లామల్యాల మండలంలోని నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ లో నివాసముండే మహమ్మద్ షబ్బీర్ అనే వ్యక్తి కి సరైన ఉపాధి దొరక క పోయేసరికి తనలో తాను మదన పడుతూ , సోమవారం మధ్యాహ్నం తన రూం లోని సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకొని చని పోయినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలియజేశారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి లక్ష్మ ణ్‌కుమా ర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాల వేసిగా నివాళులు అర్పించారు. వారి వెంట మండలకాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలుఉన్నారు.

## ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షుడిగా హరిప్రసాద్ ఎన్నిక

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని భగత్‌నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షునిగా కొల్లూరు హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘ కార్యాలయంలో సంఘ సభ్యులచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అనంతరం జిల్లా నాయకులు నియామక పత్రం అందజేశారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి, అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

మానవ సేవే మాధవ సేవగా సమాజ శ్రేయస్సుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మల్లిఖార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే జన్మదిన పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక దళితుడిని ప్రతిష్టాత్మకమైన హోదాలో నియమించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో గూడపు సారంగపాణి, ఎక్కటి సంజీవరెడ్డి, అన ప్రవీన మంకు అయిలయ్య, మోతూరి శ్రీనివాస్, మురహరి రాజు, దాంసాని తిరుపతి, మూడెత్తుల మల్లేష్, గురుకుంట్ల స్వామి తదితరులున్నారు.

# ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు కీలకం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రతి ప్రభుత్వ పథకం అమలులో రేషన్ కార్డులు అత్యంత కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం స్థానిక రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికై ఏ ఒక్క సంక్షేమ పథకం పూర్తిగా అమలు చేయలేదని, ప్రజలను మభ్యపెడుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను పూర్తిగా అమలు పరిచే విధంగా కృషి చేస్తుందని, ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా, ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా పేద ప్రజలకు అందేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ఇందులో భాగంగా వీర్నపల్లి మండలంలో 329 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 975 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని, ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డీఎం సివిల్ సప్లై అధికారిని రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్, మండల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఇందిరాచౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సంధర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎంపిగా గెలవడమే కాకుండా నిబద్ధతకు నిలువుటద్దంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఆటుపోట్లు ఎదుర్కున్నా విడిచిపెట్టకుండా పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఖర్గే అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ఖర్గే పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సమద్ నవాబ్, కర్ర రాజశేఖర్, జెడి రమేష్, దండి రవీందర్, దన్న సింగ్, నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్, షబానా మహమ్మద్, నెల్లి నరేష్, ముల్కల కవిత, చింతల కిషన్, నాగుల సతీష్, గుంగుల దిలీప్, కాంపెల్లి కీర్తి కుమార్, కొట్టె ప్రభాకర్, మాసూమ్ ఖాన్, ఖలీల్, అస్తాపురం తిరుమల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో 2003 నుండి 2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేరుకొని గత స్మృతులను నెమరువేసుకున్నారు. తమ తరగతి గదులకు వెళ్లి బెంచీలలో కూర్చొని చిన్న చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. అనంతరం ఆట పాటలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓదెలు, ఆనాటి ఉపాధ్యాయులైన హరీష్ కుమార్, రాజేందర్, సుధాకర్, శ్రీనివాస్, కొంరమ్మ, ఆశాలు, మధూకర్, సాగర్ పూర్వ విద్యార్థులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలకు బోరుబావులు మంజూరు



**ప్రజా పక్షం/ వేములవాడ రూరల్:** వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో నీటి కొరత సమస్య గురించి చెప్పిన వెంటనే సానుకూలంగా స్పందించి మూడు బోర్ బావులను మంజూరు చేసినటువంటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్‌కి రూరల్ మండలం ప్రజల తరపున బిజెపి మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ రూరల్ మండలంలోని జయవరం నాగయ్య పల్లి (పోశెట్టిపల్లి) నూకలమర్రి గ్రామాలకు బోరుబావిని మంజూరు చేయగా, సోమవారంరోజు జయవరం పోశెట్టిపల్లి గ్రామంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. గతంలో రూరల్ మండలం అభివృద్ధి కొరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద కోటి నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు . ఈ నిధుల మంజూరుకి సహకరించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపికి నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావుకి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, బూతు అధ్యక్షులు పంచెరుపుల మహేష్, సాగర్ల నరేష్, సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్, తూమ్ రమేష్, సందేసారి శ్రీనివాస్, ఎంద్రాల బాబురావు, ఎంద్రాల మల్లేశం, ఎంద్రాల రాములు, ఎంద్రాల నవీన్, సార నర్సయ్య, ఎంద్రాల రాజశేఖర్, నేరెళ్ల మహేష్, ఎంద్రాల కిరణ్, కాతుబండ శేఖర్, కాతుబండ శ్రీనివాస్, కాతుబండ రామ్ ప్రసాద్, జంగిటి కృష్ణ, చింతపంటి మల్లేశం, గోపు నర్సయ్య, గోపు మల్లేశం, గోపు శ్రీనివాస్, సుంకరి మల్లేశం, సంకసత్తయ్య, తోట రామస్వామి, నల్ల రమేష్, గోపు రమేష్, గోపు విజయ్, గోపు వెంకటేష్, సుంక మల్లికార్జున్, సుంక దివాకర్, చింతపంటి ప్రకాష్, బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భీమ్ ఆర్మీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ కేంద్రంలో భీమ్ ఆర్మీ పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భీమ్ ఆర్మీ 10 సంవత్సరాల క్రితం ఉత్తరాది రాష్ట్రాల్లో అగ్రవర్ణ లు దళిత సమాజం పై చేస్తున్న ఆధిపత్య ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాటి యువ న్యాయ విద్యార్థులైన చంద్రశేఖర ఆజాద్, వినయ్ రతన్ సింగ్, సతీష్ కుమార్ కలిసి 2015 జూలై 21న ఏర్పాటు చేసి దేశంలో అట్టడుగు వర్గాలను బడుగు బలహీన వర్గాలను ఏకం చేసే వారికి జరిగే అన్యాయాలపై పోరాటాలకు సిద్ధమయ్యారని అన్నారు మహాత్మా పూలే, పెరియార్ ,అంబేద్కర్, కన్సీరం లాంటి మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆలోచన విధానాముల్తో బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారిని సంఘటితం చేస్తూ దేశములో నేటికీ దళిత బహుజన వర్గాలపై రైతులు పైన ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా భీమ్ ఆర్మీ నిలబడుతు వస్తుందని అన్నారు ఈ 10 సం ల కాలములో ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించి ఘనత భీమ్ ఆర్మీ ది అని అన్నారు నేటి యువత భీమ్ ఆర్మీ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని అగ్రవర్ణ కులాల ఆధిపత్య ధోరణి పై, విద్యా, వైద్యా ,రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం అవ్వాలని అన్నారు అలాగే రానున్నటువంటి స్థానిక సంస్థల ఎలక్షనులో చదువుకున్న యువత . బడుగు బలహీనర్గాలు బహుజన సమాజం అధిపత్య పాలకులకు లొంగకుండా ఐక్యం అవుతూ వారసత్వ రాజకీయాలను స్వస్తి పలికేలా ఎదురొడ్డి స్థానిక సంస్థల నిలబడి గెలువని అన్నారు,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భీమ్ ఆర్మీ పోటీ చేస్తుంది అని అన్నారు...భీమ్ ఆర్మీ చేస్తున్న పోరాటాలకు బహుజన యువత కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు హరీష్, వినయ్, రాజు, ప్రశాంత్, నాగరాజు, గోపి, విజయ్, సతీష్, మధు, అరుణ్, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై గేదె మృతి చెందినట్లు రైతు బోరబొంతల అనిల్ తెలిపారు. ధర్మపురి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బోరబొంతల అనిల్ కు చెందిన గేదె సోమవారం మేతకై వెళ్లింది. గ్రామానికి చెందిన నలివెల్లి తిరుపతికి చెందిన భూమిలో ఉన్న మినీ ట్రాన్స్‌ఫార్మర్ కు ప్రమాదవశాత్తు తగలడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ 90వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

## రహదారిపై పిచ్చి మొక్కల తొలగింపు



**ప్రజాపక్షం/ముత్తారం/రామగిరి :** మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ సమగ్ర సహకారంతో రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ ప్రజలు రైతులు వారి పొలాలకు, అలాగే పర్యాటక ప్రాముఖ్యత కలిగిన రామగిరి ఖిలాకు వెళ్లే రహదారిపై ఇరువైపులా పెరిగిన మొక్కలు మరియు కంప చెట్లు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా పెరిగి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారాయి. ఈ అంశాన్ని గ్రామస్తులు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సింగరేణి RG3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు కి సమాచారం అందించారు. .ఈ కార్యక్రమానికి సహకరించిన మన ప్రాంత అభివృద్ధి శీలి,ప్రజల పట్ల అహర్నిశలు కృషి చేసే నాయకుడు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కి, గ్రామానికి ప్రత్యేకంగా స్పందించిన ఆర్జీ3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు కి రత్నాపూర్ గ్రామ రైతులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఆషాఢమాసం గోరింటాకు, గాజుల సంబరాలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి పట్టణం రంగంపల్లి 10 వ వార్డు పరిధిలో కటికనపల్లి స్వరూప రవి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆషాఢ మాసం గోరింటాకు, గాజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ సందనవేణ సునీత హాజరయ్యారు. మహిళలు గోరింటాకు వేడుకలకు ముందు గాజులు వేసుకున్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా గోరింటాకు, గాజుల పండుగ వేడుకలు జరిపినట్లు రవి కుమార్ తెలిపారు. ఉత్సాహంగా మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాదె మాధవి, మాజీ సర్పంచులు పూదరి మహేందర్, కొండి కనుకయ్యతోపాటు తమ్మడబోయిన ఓదెల యాదవ్, అమీరిశెట్టి సతీష్, పాల్గొన్నారు.

## జిల్లాలో విశ్వబ్రాహ్మణ పరిచయ వేదిక విజయవంతం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లా స్వర్ణకార సంగం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత విశ్వబ్రాహ్మణ పరిచయ వేదిక విజయవంతం అయ్యిందని జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంగు శ్రీనివాస్, శ్రీరామోజు రాజు తెలిపారు. శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ చిత్రపటానికి వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆ సంఘం ముఖ్య సలహాదారులు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారి నిర్వహించిన విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులతో పాటు మహారాష్ట్రకు చెందిన విశ్వబ్రాహ్మణులు కూడా హాజరు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు సుమారు 250 మంది అబ్బాయిల కుటుంబాలు హాజరుకాగా సుమారు వంద మంది అమ్మాయిలకు సంబంధించిన కుటుంబాలు హాజరై పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. చిన్నారులు నిర్వహించిన హిందూ సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంగం కోశాధికారి కనపర్తి భాస్కరచారీ, జిల్లా మాజీ అధ్యక్షులు మడుపు రాంనర్సయ్య, శ్రీరామోజు సత్యనారాయణ, పరిచయ వేదికకు హాజరైన అమ్మాయి, అబ్బాయి ల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 23న విద్యాసంస్థల బంద్



ప్రజాపక్షం/వాంకిడి :విద్యారంగ సమస్యల పరిష్కారానికి జులై 23న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుందని, అందరూ మద్దతు ఇవ్వాలి అని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి కోరారు. వాంకిడిలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, డిఇఒ, ఎంఇఒ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాల సమయ పాలనను సవరించాలని చెప్పారు. ఆర్‌టిసిలో విద్యార్థులకు ఉచిత పాసులు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ నాయకులు షేక్ సమీర్, అయ్యూబ్ ఖాన్, సాయినాథ్, వినేష్ పాల్గొన్నారు.

## ఆదివాసీల బంద్ ప్రశాంతం



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :జిఒ 49 రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు అని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ కుమార్ స్పష్టం చేశారు. జిఒ నెంబర్ 49 రద్దు చేయాలని ఆదివాసి జెఏసి పిలుపు మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఆర్‌టిసి బస్సులు అరకొరగా తిరిగాయి. ఆదివాసి సంఘాల నాయకులు బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించి బస్సులను ఆపేశారు. తెరిచి ఉన్న కొన్ని దుకాణాలను మూసివేయించారు. ఆసిఫాబాద్‌లో ప్రధాన రహదారులపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరంగ మాలశ్రీ, కోట శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. 339 గ్రామాల్లో సర్వే చేశామని చెబుతుండటం వాస్తవం కాదని, జిఒ రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం అని హెచ్చరించారు. బంద్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్, ఎఎస్‌పి చిత్తరంజన్ నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ రవీందర్ సుమారు రాత్రి నుంచే పరిశీలన చేశారు. జిల్లా కేంద్రానికి పెద్దఎత్తున ఆదివాసులు తరలిరాకుండా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్ ప్రశాంతంగా ముగిసింది.

# వెన్నెల గ్రామ సంఘం తాత్కాలిక షెడ్ ధ్వంసం

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/జైపూర్:మా గ్రామ సంఘం తాత్కాలిక షెడ్‌ను దౌర్జన్యంగా కూల్చిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటివి మళ్లీ జరగకుండా అధికారులు భద్రత కల్పించాలని జైపూర్ విఓ అధ్యక్షురాలు మద్దుల సునీత, మాజీ అధ్యక్షురాలు కూన అంజలి, కోశాధికారి దీపిక డిమాండ్ చేశారు. జైపూర్ మండల కేంద్రంలో ఇంద్ర కాంతి పథకం కింద కార్యకలాపాలు నిర్వహిస్తున్న వెన్నెల గ్రామ మహిళా సంఘానికి చెందిన తాత్కాలిక షెడ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి దౌర్జన్యంగా ధ్వంసం చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.., గ్రామ సంఘం గత కొన్ని సంవత్సరాలుగా ఐకెపి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆదర్శ గ్రామ సంఘంగా గుర్తింపు పొందింది. సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం అప్పట్లో అధికారుల సూచనతో సింగిల్ విండో కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ భూమిలో తాత్కాలికంగా షెడ్ నిర్మించారు. అయితే గోదావరిఖని ప్రాంతానికి చెందిన కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బలవంతంగా షెడ్‌ను కూల్చారు. దీనిపై గ్రామ మహిళా సంఘం సభ్యులు తీవ్రంగా నిరసన తెలిపారు. ఇది ప్రభుత్వ భూమి. అధికారుల అనుమతితో ఉపయోగిస్తున్నాం. అయినా కొంతమంది వచ్చి శ్రామిక మహిళల సంపాదనకు అడ్డుపడటం బాధాకరం అని గ్రామ సంఘ సభ్యులు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని గ్రామ మహిళా సంఘం సభ్యులు కోరారు.

# విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉంది: కలెక్టర్

ప్రజాపక్షం /నస్పూర్ :విద్యార్థినుల ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉంది. కొంత మంది అనవసరం గా కలుషిత ఆహారంపై వదంతులు వ్యాపిస్తున్నారు. అలాంటి వా రిపై చర్యలు తీసుకుంటాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీ పక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గి రిజన బాలికల వసతి గృహంలో 8వ తరగతి విద్యార్థిని బి. తరుణి జ్వరంతో, 6వ తరగతి విద్యార్థిని బి. రేవతి టాన్సిలైటిస్‌తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా, మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా నిలకడగా ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఎటిడి ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు ప ర్యవేక్షణ చేస్తున్నారు. మీడియా ప్రతినిధులు ఆసుపత్రిని సందర్శించినప్పుడు వైద్యులు కూడా విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉందని స్పష్టంగా తెలిపారు. కొన్ని వర్గాలు దీన్ని కలుషిత ఆహారం తినడంపై అనవసరమైన ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు యత్నిస్తున్నాయని, అవాస్తవ ప్రచారాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిఒ 49 చట్టానికి వ్యతిరేకంగా నిరసన



ప్రజాపక్షం /చెన్నూర్ :ఆదివాసీలను, పేదలను భూముల నుంచి వేటాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయి. జిఒ 49ను వెంటనే రద్దు చేయాలి అని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఎజిఎస్) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం అన్నారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఏజెన్సీ బంద్‌లో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిఒ 49 కాపీలు, ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసనకు సిపిఎం మద్దతు తెలిపింది. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలను, ఆదివాసీలను భూముల నుంచి వెళ్లగొట్టేలా చర్యలు తీసుకుంటోందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అదే పని కొనసాగిస్తోందని ఎర్మ పున్నం ఆరోపించారు. జిఒ 49 అమలుతో 339 ఆదివాసీ గ్రామాలు, 3 లక్షల ఎకరాల భూములు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే కవ్వాల్ టైగర్ జోన్, ప్రాణహిత, కృష్ణ జింకల అభయారణ్యం, శివ్వారం మొసళ్ళ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధిస్తున్నారని తెలిపారు. నెన్నెల మండలం కర్జి గ్రామంలో గతంలో టిడిపి, కాంగ్రెస్ హయాంలో మంజూరు చేసిన ఇళ్లు కట్టుకున్నా ఇప్పుడే అటవీశాఖ ఇల్లు కట్టనివ్వడం లేదన్నారు. రెవెన్యూ స్థలంలో ఇసుక తీయనివ్వకపోవడం కూడా ఈ వేధింపులో భాగమేనన్నారు. ఇది ఆదివాసీలపై ప్రభుత్వం చేస్తున్న అన్యాయానికి నిదర్శనం. ఇలాంటి చట్టాలను రద్దు చేయకుంటే మా పోరాటం మరింత ఉధృతం అవుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకురాలు సామల ఉమారాణి, టాగ్స్ నాయకులు భాగాల మహేష్, సిటియు మండల నాయకురాలు శారద, డివైఎఫ్ నాయకురాలు సరిత, మహిళా మండలి నాయకురాలు బోయిరే రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోషం, చంద్రప్రమీల, మహేశ్వరి, బాపు, ఎల్లక్క పాల్గొన్నారు.

# జిఒ 49 రద్దు చేయాలని ఆదివాసీల బంద్



ప్రజాపక్షం /చింతలమానేపల్లి ;రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జారీ చేసిన జిఒ నం.49ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి మండలంలో సోమవారం ఆదివాసీ సంఘాలు సంపూర్ణ బంద్‌ను నిర్వహించాయి. తుడుం దెబ్బ ఆదివాసీ పోరాట సమితి సహా ఇతర తొమ్మిది తెగల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ బంద్‌లో, టైగర్ కన్జర్వేషన్ కారిడార్ పేరుతో తీసుకొచ్చిన జిఒ 49 తమ హక్కులను కాలరాస్తోందని ఆదివాసీలు ఆరోపించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని 1/70, పెసా చట్టాలను ఉల్లంఘిస్తూ గ్రామ సభల తీర్మానాలు లేకుండానే ఈ జిఒను అమలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. జిఒ రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ బంద్‌కు మండల బిజెపి అధ్యక్షుడు డోకే రామన్న సహా పలువురు నాయకులు, ప్రజలు మద్దతు తెలిపారు. దుకాణాలు, వ్యాపార సంస్థలు మూతపడటంతో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా బంద్ ప్రశాంతంగా కొనసాగిందని పోలీసులు తెలిపారు. ఈ బంద్‌లో కుర్మా ప్రసాద్, గట్ల శంకర్, కొమురం కనకయ్య వంటి పలువురు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద బంద్‌కు వ్యాపారస్తుల మద్దతు



ప్రజాపక్షం /సిర్పూర్ టి :ఆదివాసుల హక్కుల కోసం పోరాటం ఆగదని, జిఒ 49ను వెంటనే రద్దు చేయాలి అని ఆదివాసీ నేతలు డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ అనుబంధ సంఘాల పిలుపుమేరకు సోమవారం సిర్పూర్ టి మండల కేంద్రంలో బంద్ జరిగింది. అన్ని వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి. మార్కెట్లు, షాపులు, హోటళ్లు ఉదయం నుంచే మూసివేశారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపి, ఆదివాసీ సంఘాల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో బంద్ శాంతియుతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆదివాసీ నేతలు మాట్లాడుతూ, భూముల పరిరక్షణ, హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, జిఒ 49ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బంద్ విజయవంతం చేయడంలో సహకరించిన వ్యాపార వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచికల్‌పేట్‌లో జిఒ 49 వ్యతిరేక బంద్



ప్రజాపక్షం /పెంచికల్‌పేట్ :జిఒ 49 అమలు చేస్తే జిల్లాకు తీవ్ర అనర్థాలు కలుగుతుందని, వెంటనే రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆదివాసీ నేతలు హెచ్చరించారు. సోమవారం పెంచికల్పేట్‌లో జిఒ49 కు వ్యతిరేకంగా బంద్ జరిగింది. వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు తెలిపారు. మార్కెట్లు, షాపులు, హోటళ్లను మూసేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ, జిఒ 49 వల్ల కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఉపాధి అవకాశాలు కోల్పోతుందని వివరించారు. వెంటనే జిఒ 49ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఉద్యమాన్ని మరింత ఉద్ధరింపజేస్తామని హెచ్చరించారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యం

### విజయ్ ప్రసాద్, రఘుకుమార్



ప్రజాపక్షం / మందమర్రి :ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తి సాధించాలంటే ప్రతి కార్మికుడు, సూపర్వైజర్ భద్రత ప్రమాణాలు పాటించాలని, సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం అని మందమర్రి ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్ అన్నారు. సోమవారం మందమర్రి జివిటిసిలో ఫ్రంట్‌లైన్ సూపర్వైజర్లకు 12 రోజుల పాటు నిర్వహించే స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభమైంది. హెచ్‌ఆర్‌డి విభాగం ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ మనుగడకు సూపర్వైజర్ల పాత్ర ఎంతో కీలకమని, శిక్షణలో పొందే మెలకువలు సురక్షితమైన ఉత్పత్తికి దోహదపడతాయని వివరించారు. సిఎంఆర్ 2017లో పేర్కొన్న సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌ను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. నైపుణ్య అభివృద్ధి ద్వారా రక్షణ పెరిగితే ఉత్పత్తి పెరగడం సహజం. సింగరేణి అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, ఎఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, జివిటిసి మేనేజర్ శంకర్, శిక్షకులు అశోక్ కుమార్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా ఆవుకు అంత్యక్రియలు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :**మనిషి ప్రేమకు ఎల్లలుండవు. అది అయినవారి మీదైనా, పశువుల మీదైనా , ఎంతగా ప్రేమిస్తారో దూరమైతే అంతగా విలవిల్లాడిపోతారు. రైతైతే తనను పోషిస్తున్న పశువులపై మరింత ప్రేమను పెంచుకుంటాడు. తాను కంటికి రెప్పలా చూసుకుంటు దైవంగా భావించే గోమాత మృతి చెందడంతో రైతు కుటుంబం విలవిల్లాడిపోయింది. ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన రైతు అరే రాజుకు చెందిన మూడోతరం ఆవు కొరింత ఆకు తిని అనారోగ్యానికి గురైంది. ఆవును కాపాడుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేవు. దీంతో రైతు అరే రాజు కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. మృతి చెందిన ఆవుకు ప్రత్యేక పూజలు చేసి శాస్త్రోక్తంగా ఊర చెరువులో సోమవారం ఘనంగా హిందూ సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. బిజెవైఎం మండల అధ్యక్షుడు సతీష్, తదితరులుపాల్గొన్నారు.

## కొత్త సహకార సంఘం అవుతుందా... లేదా...

**ప్రజాపక్షం/నందిపేట్:**నందిపేట్ మండల కేంద్ర ంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు కలగానే మిగిలిపోయింది. త్వరలో స్తానిక సంస్తల ఎన్నికలు రానున్నాయి. రైతులకు అందుబాటులో ఉండాలని కొన్ని గ్రామాల రైతుల తో కొత్త సహకార సంఘం ఏర్పాటు చేయాలని ప్ర భుత్వం నిర్ణయించింది. కానీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఈ విషయాన్ని నిజామాబాద్ జిల్లా డిసివో శ్రీనివాస్ రావుకు రైతులు వినతి ప త్రం అందజేశారు. నందిపేట్ గ్రామ రైతులు మ ండల కేంద్రంలో సహకార సంఘం ఏర్పాటుకు ప్ర తిపాదనలు ప్రభుత్వానికి పంపాలని డిసివోను కో రారు. నందిపేట్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం ఐలాపూర్ సొసైటీ నుండి వేరుచేసి ప్ర త్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం గురించి ప్రజాప్రతినిదులకు వేడుకున్నారు.

## కేజ్రీవాల్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన ఆప్..

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పై చేసిన వ్యాఖ్యలను ఆప్ నిర్మల్ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ తీవ్రంగా ఖండించారు.మంగళవారంలోగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పి,వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు, పెన్షన్ల పెంపు జరగకపోవడం వంటి సమస్యలను పరిష్కరింలేదని హైదర్ విమర్శించారు. తెలంగాణ సమస్యలు వదిలేసి కేజ్రీవాల్‌పై మా ట్లాడితే ఊరుకునేదిలేదనిఆయనహెచ్చరించారు .ఢిల్లీలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, తక్షణమే ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డి మా ండ్ చేశారు.లేనిపక్షంలో జూలై 22న మంగళవారం జూబ్లీ హిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసా న్ని ముట్టడిస్తామని సయ్యద్ హైదర్ హెచ్చరించారు.

## వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్న రైతులు..

**ప్రజాపక్షం/ముధోల్ :**వర్షాకాలం ప్రారంభమై 45 రోజులు కావస్తున్న నేటి వరకు ఒక్కటైన ఒక్కటి చిన్న పాటి భారీ వర్షం లేదు.వర్షం లేకపోతే దాని ప్రభావం పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుంది.దీంతో రైతులు ఎప్పుడెప్పుడు వర్షం పడుతుందని వరణుడి కరుణ కోసం అనునిత్యం ఆకాశం వైపు చూస్తూ ఆందోళన పరిస్థితిలో ఉన్నారు.గతంలో ఇలా ఎన్నడు జరగలేదు.నేటి సమయం వరకు భారీ వర్షాలు కురిసి వాగులు,వంకలు నిండా నీటితో కలకలలాడేవి.ఇప్పుడు ఎక్కడ చూసిన చుక్క లేని పరిస్థితి నెలకొంది.వాతావరణ శాఖ గతంలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని భావించిన ఇప్పటివరకు చిన్నపాటి వర్షాలు కూడా లేవు.ముధోల్ మండలంలోని అత్యధిక కుటుంబాలు వ్యవసాయం పైనే ఆధారపడేవాళ్లే.వర్షం లేకుండా పంటలు పండడం అసాధ్యం ముధోల్ మండలంలో సోయా వరి పంట అత్యధిక విస్తీర్ణంలో పండించే పంటలు.దాంతో పాటు కొంత మేరకు పత్తి పంట పండిస్తారు.మొదట్లో సోయా పంటకు అవసరమైన వాతావరణం ఉన్నపంట ఎదుగుతున్న కొద్ది దానికి కావాల్సిన వర్షం కురవడం లేదు.పైగా ఇప్పుడు సోయా పంట ఆకులను చీల్చే పురుగు పడడం మొదలైంది.నేలలో తేమ లేకపోవడంతో పంటపై మందులు వాడడంతో ఇప్పటికే చాలా మంది సోయా పంట ముడుచుకుపోయి పసుపు రంగులో మారుతోంది.పంటపై వచ్చే పురుగులు,తెగుళ్లు పోవాలంటే ఖచ్చితంగా మందులు పిచికారి చేయాల్సిందే.వర్షంపడని సమయంలో రైతు ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది.ఇక వరి పండించే రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది.బోరుబావి నీళ్లు ఎంత ఉన్న పై నుండి కురిసే వర్షమే వరి పంటకు ఎంతో ముఖ్యమైన ఆధారం.బోరుబావులున్న రైతులు తడిసినంత భూమిని సాగు చేసుకుంటారు.దాదాపు రైతులకు బోరు బావులున్న వాటి ద్వారా వచ్చే నీరు ఎంతో కొంత మాత్రమే.ఇలాంటి రైతులు నారు వేసే సమయం అయిపోతున్న ఏమి చేయలేని

## 23వ తేదీన విద్యాసంస్థల బంద్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం మిగలదు అని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యాలను కోరారు. సోమవారం ఆసిఫాబాద్‌లో ఎస్‌సి బాలుర వసతి గృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని బంద్‌కు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఇఒ, డిఇఒ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. అన్ని విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఆసిఫాబాద్ డివిజన్ నాయకులు షేక్ సమీర్, అయ్యూబ్ ఖాన్, దుర్గే భరత్, జాడే అవినాష్, నితిన్, మధుకర్, సుశాంత్, ప్రణయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాయి సెంటర్ రాజ్ గోండ్ సేవా సమితి నూతన సభ్యుల ఎన్నిక



**ప్రజాపక్షం/కేరమేరి :**కుంరం భీమ్ హట్టి బేస్ క్యాంప్‌లో ఆదివారం రాయి సెంటర్ రాజ్ గోండ్ సేవా సమితి మండల కమిటీకి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మడావి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మండల అధ్యక్షుడిగా పెందోర్ మోతిరం, ఉపాధ్యక్షులుగా కుడుమేత జాలింషావు, ఆత్రం రాము, ప్రధాన కార్యదర్శిగా ఆత్రం తుకారాం, కార్యదర్శిగా సిడం ధర్ము, కోశాధికారులుగా ఆత్రం లింబరావు, ఆత్రం సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పెందోర్ మోతిరం మాట్లాడుతూ రాయి సెంటర్ అనేది ఆదివాసీలకు కోర్టు లాంటిదని, సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్రం చందాన్ షావు, ఆత్రం లింగు, మండల ఝరి రాయి సెంటర్ సర్మేడి ఆత్రం బొజ్జిరావు, మాజీ మండల సర్మేడి మాడవి రఘునాథ్ రావు, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుడుమేత సోము, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు సేడ్మాకి తుకారాం, కుంరం నాణేశ్వర్, ఆత్రం కుసుమ్రావు, కుంరం భీమ్ రావు, కుర్సెంగా దుందేరావు, మాడవి తుకారాం, ఆత్రం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల, కార్మికుల హక్కుల కోసం బిఎంఎస్ ఉద్యమాలు




**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :**బొగ్గు గనులు, కార్మికుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా బిఎంఎస్ ఉద్యమాలు చేపట్టనున్నట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియాకు సంబంధించిన ఉద్యమాల షెడ్యూల్‌ను వెల్లడించారు. జూలై 24 నుండి సెప్టెంబర్ 15 వరకు నాలుగు విడతల్లో ఈ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో జూలై 24 నుండి 31 వరకు పిట్ మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌ల ద్వారా కార్మికులను చైతన్యపరుస్తామని చెప్పారు. రెండవ విడతగా ఆగస్టు 5 నుండి 14 వరకు ప్రజలు, ప్రజాప్రతినిధులకు మెమోరాండాలు అందజేస్తామని పేర్కొన్నారు. మూడవ విడతలో ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు జిఎం కార్యాలయాల వద్ద కార్మిక వాడల్లో సమావేశాలు నిర్వహిస్తారు. నాల్గవ విడతగా సెప్టెంబర్ 15న జిఎం కార్యాలయాల ముందు మహా ధర్నా నిర్వహించి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి యాజమాన్యం ద్వారా మెమోరాండం అందజేస్తామని వివరించారు. జూలై 23న బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గనులు, ఒసిల వద్ద జెండాలు ఎగరవేసి కార్మిక వాడల్లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, మిట్టపల్లి మొగిలి, కుమ్మరి చంద్రశేఖర్, అరుణ్, ప్రశాంత్, శేఖర్ యాదవ్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బట్వాన్‌పల్లిలో నాటు సారా ధ్వంసం

### గ్రామస్తులకు పోలీసుల అవగాహన



**ప్రజాపక్షం / భీమిని/ మంచిర్యాల:**గుడుంబా తయారు చేయడం, తాగడం వల్ల ఆరోగ్యానికి హాని. యువత మత్తుకు బానిసలవుతున్నారు అని బెల్లంపల్లి రూరల్ సిఐ అశోక్ అన్నారు. సోమవారం బట్వాన్‌పల్లి గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అబ్కారీ అధికారులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు తనిఖీలు నిర్వహించి 31 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 15 లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు. నాయిని లక్షయ్య, డైలయా మలోతు అనే వారి వద్ద నుంచి సీజ్ చేసి 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ మాట్లాడుతూ, గ్రామాల్లో గుడుంబా తయారీ చేయవద్దని, మద్యం సేవనం వలన ఆరోగ్యం నాశనం అవుతుందని అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దిగజారడం, పిల్లలు చదువు మానేసి చెడు అలవాట్లకు లోనవడం జరుగుతోందని తెలిపారు. గంజాయిని ఎవరూ తీసుకోవద్దని, అమ్మకాలు, రవాణా చేయవద్దని హెచ్చరించారు. యువత మత్తుపదార్థాలకు బానిసలు కావడం చూస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలపై నిత్యం కళ్ళు పెట్టాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు సరిగ్గా ఉంచుకోవాలని, మైనర్లతో డ్రైవింగ్ చేయించవద్దని, సైబర్ నేరాలపై, మూఢనమ్మకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లగురిజల ఎస్ఐ రమేష్, కన్నెపల్లి ఎస్ఐ భాస్కర్, భీమిని ఎస్ఐ విజయ్, బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్ఐ రాకేష్, సర్కిల్ ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి బోనం సమర్పించిన వైడ్యూర్యపురవాసులు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలోని బోనాల పండుగను పురస్కరించుకుని బంగాల్పేట్ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించడం జరిగింది.వైడ్యూర్య పురం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు నిర్మల్ లో నివాసముంటున్నారు.అందరి ఐక్యతతో కుల మాతాలకు అతీతం తావులేకుండా అందరు కలిసికట్టుగా ఈ బోనాలను అమ్మవారికి సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు.ఆ గ్రామానికి ఒక ప్రత్యేకమైనటు వంటి చరిత్ర కలిగి ఉందిని పలువురు చెబుతుంటారు.నాడు వైడ్యూర్య పురం గా పిలుచుకోబడిన గ్రామమే నేడు వడూరు గా పిలుస్తుంటారు పురాతన కాలంలో రాజులూ నిమ్మల నాయుడు పరిపాలించిన ఊరుగా నేటికీ చారిత్మాత్మక కట్టడాలు కలిగి ఉన్నాయని పెద్దలు చెప్తుంటారు.ఇప్పటికీ కొన్ని ఆనవాలు గుర్తులు ఆ గ్రామంలో రాజుల కాలం నాటి వజ్ర వైడుర్యాలు తో పరిపాలించినవని రాజుల కాలం నాటి గ్రామంగా చెప్పుకుంటారు.ఈ కార్యక్రమంలో పట్టణవాసులు శంకర్,సుదీర్,రంగరి కిషన్,అశోక్ సంగే శ్రీనివాస్,విట్టల్,గణేష్,శ్రీధర్,భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## బీరవెల్లి గ్రామంలో బుద్ధుడి విగ్రహం ఆవిష్కరణ..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :**మండలంలోని బీరవెల్లి గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బుద్ధుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి ,జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే శాంతి మార్గాన్ని చూపెట్టింది గౌతమ బుద్ధుడు అని అంబేద్కర్ తన చివరి రోజులలో బౌద్ధ మతాన్ని స్వీకరించాడు అని అన్నారు.ఈ రోజు బీరవల్లిలో మాల సంఘ సభ్యులు అందరూ కలిసి గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ ఎల్లన్న,కుల పెద్దమనిషి రాజేశ్వర్,తాళ్ల చిన్నయ్య,నిమ్మల ప్రేమానందం,మురళి,నిమ్మల గంగాధర్,ఎర్రన్న,రాజు,సాయి అన్న,నరసయ్య,బిఎస్ఐ జిల్లా ట్రెజరీ చేపూరి అడెల్లు,మాల మహానాడు జిల్లా ట్రెజరీ రోడ్డ గంగన్న,మాల సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యశిబిరం ఆకస్మిక తనిఖీ : కాల్పోల్ తండాను సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మోపాల్ మండలంలోని కాల్పోల్ తండాను కలెక్టర్ సోమవారం సందర్శించి తండాలో పలువురికి జ్వరాలు సోకిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వర పీడితుల వివరాలను వారికి అందిస్తున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు ప్రబలేందుకు గల కారణాలను గుర్తిస్తూ పరిస్థితి అదుపు తప్పకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జ్వరాలు, ఇతర అనారోగ్య కారణాలతో అస్వస్థతకు గురైన వారికి మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానికులు వైద్య శిబిరాన్ని సందర్శించి తగిన చికిత్సలు పొందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరుపాలని స్థానిక అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాల నడుమ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య సమస్య నెలకొనకుండా సానిటేషన్ పనులు జరిపించాలన్నారు. మురికి కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల నివారణ మందులు పిచికారి చేయించాలని, ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితిని సమీక్షించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా తండాలోని ఆయా నివాస ప్రాంతాలను సందర్శిస్తూ నెలకొన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నివాస ప్రాంతాల నడుమ నిరుపయోగంగా ఉన్న టైర్లు, ఇతర వస్తువులను గమనించిన కలెక్టర్ వాటిని నివాస ప్రదేశాలకు దూరంగా పారవేయాలని స్థానికులకు హితవు పలికారు. లేని పక్షంలో దోమలు వ్యాప్తి చెంది జ్వరాలు, సీజనల్ వ్యాధులు వచ్చేందుకు ఆస్కారముంటుందన్నారు. మరో వారం రోజుల పాటు తండాలో వైద్యశిబిరం ఉంటుందని, జ్వరం ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే శిబిరాన్ని సందర్శించి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. పరిస్థితి అదుపులోనే ఉందని, ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని తండా వాసులకు కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణాధికారి డాక్టర్ తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, ఎంపీఓ కిరణ్ ఉన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ...

**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణం చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని సాయి నగర్ కాలనీలో అద్దెకి ఉంటున్న సాగర్ స్మార్ట్ కోడుకు అనారోగ్యం కారణంగా పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆదివారం రాత్రి అడ్మిట్ కాగా కుటుంబ సభ్యులందరూ ఆస్పత్రిలో ఉన్నారు.ఇంట్లో ఎవరూ లేరని గమనించిన గుర్తు తెలియని దుండుగులు దొంగతనంకి పాల్పడగా..ఈ చోరీలో 8 తులాల బంగారం,30 తులాల వెండి,50 వేల రూపాయలు నగదు పోయినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.

## కూతుర్ని వదలడానికి వెళ్తూ తండ్రి అనంత లోకాలకు..!

**ప్రజాపక్షం/బైంసా :**బాసర రైల్వే స్టేషన్ వెళ్ళే క్రమంలో అదుపు తప్పి ద్విచక్ర వాహనానికి ప్రమాదం సంభవించగా తండ్రి అక్కడికక్కడే మరణించిన ఘటన సోమవారం వేకువజామున చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులో విద్యాభ్యసిస్తున్న కూతురు డి.నిఖిల నీ సోమవారం వేకువజామున బాసర రైల్వే స్టేషన్ లో దిగబెట్టడానికి వెళ్ళే క్రమంలో బైంసా మండలం దేగాం గ్రామ సమీపాన గల బ్రిడ్జి వద్ద అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తాపడడంతో తండ్రి దొంతుల గణేష్ (43),కూతురు ఇద్దరు బ్రిడ్జి కింద పడిపోయారు.తండ్రి అక్కడికక్కడే మరణించగా..కూతురు లక్కికి తీవ్ర గాయాలయ్యాయనీ తెలిపారు.తండ్రి గణేష్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించగా,కూతురు నిఖిల బైంసాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపోందుతుంది.మృతుడు గణేష్ కు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ ఘటన తెలుసుకున్న బంధువులు సన్నిహితులు శోకసంద్రంలో మునగగా,ప్రస్తుతం కుబీర్ గ్రామంలో విషాదఛాయలు అములుకున్నాయి.

## ఖానాపూర్ నూతన ఎఫ్‌డిఒగా శివకుమార్ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారిగా నిర్మల్ స్పెషల్ స్క్వాడ్ ఫారెస్ట్ డివిజన్ అధికారి శివ శివకుమార్ సోమవారం స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.మంచిర్యాల్ జిల్లా చెన్నూర్ డివిజన్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పనిచేసి,పదోన్నతి పై నిర్మల్ జిల్లా స్పెషల్ స్క్వాడ్ ఫారెస్ట్ రేంజ్ డివిజన్ అధికారిగా వచ్చారు.అక్కడి నుండి ఖానాపూర్ మండల ఫారెస్ట్ డివిజన్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తన దృష్టికి తీసుకురావాలని,అటవీ సంపదను కొల్లగొట్టే వారు ఎంతటి వారైనా శిక్ష అర్హులని,అలాంటి సంఘటనలు జరగకుండా చూస్తానని తెలియజేశారు.

## ఫుడ్ పాయిజన్ బాధిత విద్యార్థినులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మంచిర్యాల:**మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థినులను సోమవారం మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ఆశ్రమ పాఠశాలలో పురుగుల అన్నం తిన్న కారణంగా 8వ తరగతి విద్యార్థినీ తరుణి, 6వ తరగతి విద్యార్థినీ అలకనంద రేవతి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అయినప్పటికీ పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ గురుకుల, గిరిజన పాఠశాలలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని విమర్శించారు. అప్పట్లో ఈ పాఠశాలల్లో సీటు పొందేందుకు ఎంఎల్ఏలు, మంత్రులతో సిఫారసులు చేయించినా అవకాశం దొరకని స్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు పరిస్థితి తలకిందులైందన్నారు. పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 50 లక్షల రూపాయల నిధులతో దత్తాత్రేయ మందిర నిర్మాణం..

### చింతల్ బోరి గ్రామంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ..



**ప్రజాపక్షం/బైంసా:**మండలంలోని చింతల్ బోరి గ్రామంలో 50 లక్షల రూపాయల సిజిఎఫ్ నిధులతో ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ దత్తాత్రేయ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణనికి నిధులు తన హాయంలో మంజూరవడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు.దశలవారీగా గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు.మంత్రికి ఉత్తంకుమార్ రెడ్డి ఇరిగేషన్ విషయంలో తనకు సహాయ సహకారాలు అందిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు.గుండెగా సమస్యపై పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికి పట్టించుకోవడం లేదన్నారు.వచ్చే అసెంబ్లీ సమావేశంలో గుండెగాం సమస్యపై చర్చిస్తామన్నారు.చింతల్‌బోరి సాయి నుండి మహాగాం రోడ్డు నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తానని చెప్పారు.అభివృద్ధి విషయంలో గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు,మాజీ ఎం.పి.పి.అబ్దుల్ రజాక్,మాజీ వైస్ ఎం.పి.పి.లు నర్సారెడ్డి,రాంకిషన్ పటేల్,నాయకులు సాంవ్లీ రమేష్,పండిత్ రావ్ పటేల్,బిజెపి బైంసా మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి,స్థానిక నాయకులు,బిజెపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం కొరకు అతిథి అధ్యాపకులు అవసరమని రసాయన శాస్త్రం ఒకటి, కంప్యూటర్ సైన్స్ రెండు, ఇంగ్లీష్ ఒకటి, తెలుగు రెండు, సబ్జెక్టులలో బోధించుటకు అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. పెద్దన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు డిగ్రీ కళాశాలలో వారి బయోడేటా విద్యార్హతలు జత చేసి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు స్వీకరించుటకు ఈ నెల 27వ తేది చివరి తేదని తెలిపారు. ఇంటర్వ్యూలు నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో 55శాతం తో పీజీ, పాసై ఉండాలన్నారు. గతంలో బోధన అనుభవం ఉన్నవారు సర్టిఫికెట్ జత చేయాలని తెలిపారు. మిగత వివరాలకు 8919456086, 9949239238 అనే ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

## కేరమేరిలో ఆదివాసీ హక్కుల గళం



**ప్రజాపక్షం/కేరమేరి :**జిఒ నెంబర్ 49ని తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ అనుబంధ సంఘాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కేరమేరి మండల కేంద్రం పూర్తిగా నిలిచిపోయింది. సోమవారం ఉదయం నుంచే మార్కెట్లు, షాపులు, హోటళ్లు మూసివేయడం జరిగింది. స్థానిక వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మధుకర్ పర్యవేక్షణలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా అమలు చేశారు. ఆదివాసీ నేతలు వ్యాపారవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివాసుల హక్కులు, భూముల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని, జీవో నెంబర్ 49ని రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

* హజరైన 5వేల మంది యువత
* 85 కంపెనీలు పాల్గొన్న వేడుక




**ప్రజాపక్షం / హుజురాబాద్ :**హుజురాబాద్ నియోజవర్గంలో నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగా, యువత ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. హుజురాబాద్‌పట్టణంలోని సిటి సెంటర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ జాబ్ మేళాలో 5వేల మంది అభ్యర్థులు హజరయ్యారు. 85 ప్రయివేట్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించడంతో వాతావరణం ఉద్యోగ పండుగలా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు దారి చూపించడమే తన కర్తవ్యం అన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జాబ్ మేళా విజయవంతం కావడం పట్ల ఆనందోత్సాహం కనిపించింది. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న యువత కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇదే తరహాలో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, మున్సిపల్ నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెచ్82 సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**నిర్మల్ జిల్లా కేంద్రంలోని టిఎన్‌జిఓస్ భవనంలో సోమవారం తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల హెచ్.82 సంఘం సభ్యుల సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రాష్ట్ర నాయకత్వం పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా లింగన్న,ప్రధాన కార్యదర్శిగా నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధం గా,నిర్మల్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శిగా రాజేశ్వర్ బాధ్యతలు చేపట్టగా,బైంసా డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులుగా శివాజీ,కరుణాకర్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల హెచ్.82 సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖవత్ పాషా,ప్రధాన కార్యదర్శి సాయి హాజరయ్యారు.వీరితో పాటు శ్రీకాంత్, రాము,ఇ తర జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ధిక్కార స్వరం దాశరథి

మాజీ మంత్రి ఎమ్మెల్యే
గంగుల కమలాకర్



**ప్రజాపక్షం/కరీంనగర్:**తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఫిలింభవన్‌లో జరిగిన దాశరథి శతజయంతి సదస్సుకు కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంతా ఎత్తుకు ఎదిగిన కవి దాశరధి అని, ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదని, తెలంగాణ రాష్ట్రానికి అసలు సిసలైన సాహిత్య ఆస్తి దాశరధి అని అన్నారు. నిరంకుశ నిజాం పాలనపై విరుచుకు పడిన కవితా శతఘ్ని దాశరధి అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ కేతాన్ని ఎగురవేయాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి కార్యక్రమాలు చేయకుండా దాశరధిని విస్మరించిందన్నారు. దాశరధి శతజయంతిని ప్రభుత్వపరంగా సంవత్సరం అంతా నిర్వహిస్తూ ఉత్సవాలు చేయాలని, దాశరధి పురస్కారాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దాశరధి శతజయంతి సదస్సును ఘనంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్, అతని కార్యవర్గాన్ని అభినందించారు. అనిల్ స్ఫూర్తితో సాహిత్య సంస్థలు, సాహితీవేత్తలు, కవులు, రచయితలు మరుగున పడ్డ మన తెలంగాణ కవులను మరొక్కసారి స్మృతిలోకి తెచ్చుకుని వారి కవిత్వ వారసత్వాన్ని సమసమాజ దృక్పధాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం దాశరధి జీవితం సాహిత్యంపై డాక్టర్ గిరిజ మనోహర్‌బాబు, దాశరధి సినిమా సాహిత్యంపై నిజాం కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునగరి శరత్ చంద్ర విస్తృత ఉపన్యాసాలు చేశారు. అతిధులుగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, విశ్రాంత ప్రాచార్యులు, అన్నాడు గజేందర్‌రెడ్డి, సంస్కృత తెలుగు పండితుడు దాశరధితో బంధుత్వం ఉన్న డి.రాజా రామ్మోమన్, జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల రవీందర్‌లు మాట్లాడారు. అంతకుముందు దాశరధి సాహిత్యంపై కవితలు, పద్యాలు రాసిన కవులు, రచయితలను ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, శాలువలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి దొమ్మాటి శంకర్ ప్రసాద్, సంస్థ బాద్యులు, తదితరులున్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన మున్నూరు కాపు నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎంపిక జరగగా నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, ప్రధాన కార్యదర్శి బండి మహేష్‌లతో పాటు కార్యవర్గాన్ని మంత్రి అభినందించారు.

**నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా రాజేష్, మహేష్**

ధర్మపురి పట్టణ మున్నూరు కాసు సంఘం అధ్యక్షులుగా చీపిరిశెట్టి రాజేష్ వరుసగా రెండోసారి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా బండి మహేష్, ఉపాధ్యాక్షులు చల్ల రవి, ముత్తినేని లక్ష్మణ్, కోశాధికారిగా బుక్క మహేష్‌లతో పాటు ఇతర కార్యవర్గం ఎన్నికయ్యారు.

## బ్రాహ్మణ నిత్యాన్న సత్రం వద్ద బోరు మోటారుకు శంకుస్థాపన



కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధుల
నుంచి రూ. 5 లక్షల నిధుల మంజూరు

**ప్రజాపక్షం/వేములవాడటౌన్:** వేములవాడలోని బ్రాహ్మణ నిత్యాన్న సత్రం వారు నిర్మిస్తున్న అన్నదాన భవనానికి కేంద్ర మంత్రి మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధులతో బోరు మోటారు పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. భవన నిర్మాణానికి నిధుల అవసరం ఉండగా, బ్రాహ్మణ సత్రం సభ్యులు మరియు బీజేపీ పట్టణ శాఖ నాయకులు కలిసి బండి సంజయ్ ని కలిసిన వెంటనే ఆయన స్పందించి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. అంతేకాకుండా, బోరింగ్ వేసి మోటారు అమర్చే బాధ్యతను కూడా స్వీకరించిన బండి సంజయ్ ఇచ్చిన మాట మేరకు ఈరోజు శంకుస్థాపన అనంతరం బోరు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప రామకృష్ణ పూజా కార్యక్రమాలు నిర్వహించి, బోరింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, బ్రాహ్మణ సత్రం సభ్యులు, బీజేపీ పట్టణ శాఖ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాం షుగర్స్ పునరుద్ధరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

✻ కాంగ్రెస్ కిసాన్ సెల్‌జిల్లా అధ్యక్షుడు
జలపతి రెడ్డి



**ప్రజాపక్షం / మల్లాపూర్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో వ్యవసాయాధిరిత కర్మాగారమైన నిజాం చక్కెర కర్మాగారాన్ని నష్టాల పేరుతో మూసివేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ముందడుగు వేసి అప్పులు సైతం చెల్లించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల బి.జె.పి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరించకుంటే బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని విమర్శలు చేయడం సరికాదని తమ ప్రభుత్వం ఫ్యాక్టరీ పునరుద్ధరణలో భాగంగానే మొదటిసారిగా 150 కోట్ల అప్పులను సైతం బ్యాంకులను చెల్లించిందని గుర్తు చేశారు. చిన్నపాటి వాహనాన్ని పక్కన పెడితేనే సరిచేయడానికి నెలలు పడుతుందని అటువంటిది, పది సంవత్సరాలుగా షుగర్ ఫ్యాక్టరీ నడవలేకపోవడంతో దాన్ని సరి చేయడానికి కొత్త రకం ఇంప్లిమెంట్స్‌తో నడిస్తే రైతులకు ఎలా ఉపయోగపడుతుందని ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, దానిపై ప్రభుత్వం వేసిన అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ముందుకు సాగుతుందని అన్నారు. 1000 కోట్ల రూపాయలు వెచ్చించి ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా ఇంచార్జీ మంత్రులు ఆలోచించడం జరిగిందని, పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కావాల్సిన నిధులను ఇప్పించాలని కోరుతామన్నారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం అభినందనీయమని, కానీ ఎంఎస్‌పి ప్రకటించిన పసుపు రైతులకు 15వేల రూపాయలు మద్దతు ధర అందేలా బాద్యత కేంద్రప్రభుత్వంపై ఉందని, బిజెపి పార్టీ చేపట్టిన పాదయాత్ర స్థానిక సంస్థల్లో ఎన్నికల కోసమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభించి రైతు ప్రభుత్వంగా నిరూపించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నల్ల రాజన్న, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులుసోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** సోమవారం రోజున పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మహిళలు గోరింటాకు సంబరాలు కూడా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయురాలు నాక్ కోఆర్డినేటర్ శారద బోనం ఎత్తుకొని తోటి ఉపాధ్యాయురాలతో వచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల కరస్పాండెంట్ అల్లంకి రజిని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కాకతీయ కాలం నాటి నుంచి ఈ బోనాల పండగ ఉండేదని శతాబ్దాల చరిత్ర ఈ పండుగ ఉందని తెలియజేస్తూ ఆషాడ మాసంలో అమ్మవారు పుట్టింటికి వస్తారని, తమ తల్లిగా, ఆడబిడ్డగా పిండి వంటలు, నైవేద్యం కొత్త కుండలో వండి అమ్మవారికి బోనం అనగా భోజనం సమర్పిస్తారు. ఆషాడంలో వచ్చే వ్యాధులైన కలరా,ప్లేగు,మసూచి ప్రకృతి బీభత్యాలు రాకూడదని, వర్షాలు కురవాలని, పాడిపంటలు వృద్ధి చెందాలని సిరిసంపదలు కలగాలని మన తెలంగాణ ప్రాంతంలో అమ్మవారిని కొలిచే గొప్ప పండుగ అని తెలియజేస్తుంది. మొదట హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో మహంకాళి అమ్మవారిగా తరువాత సికింద్రాబాద్లో ఉజ్జయిని మహంకాళి అమ్మవారిగా తరువాత వివిధ ప్రాంతాలలో ఈ పండుగ ప్రారంభమవుతుందని తెలియ చేస్తుంది. కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో అలరించారు మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అపర్ణాస్త్రం అందిస్తున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంపేట్ :**నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు మైసమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేనందున హాస్పిటల్లో చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే రోహిత్ రావు మైసమ్మ దవఖాన ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయడం జరిగింది. పెద కుటుంబాలకు హాస్పిటల్లో చికిత్స నిమిత్తం ఎల్ వో సి మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే రోహిత్ రావుకు మైనంపల్లి హనుమంతరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెల్లా లక్ష్మణ్ గౌడ్, రాజు, రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండదండగా డాక్టర్ మోహన్ నాయక్

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బెల్ల సిద్ధ రాములు గుండెపోటుతో మరణించారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలియజేయగా సోమవారం రోజున వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమ్మట బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ జిట్టి మారుతి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వినోద్ నాయక్, మహేందర్, వై.వెంకటేశం, సుధాకర్, రాజు, అబ్దుల్, మోహన్ రెడ్డి, లింగం గౌడ్, నసిరుద్దీన్, సుర రాములు, సురేష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.